

## ఎస్ఎస్ కన్వెన్షనల్ లో బిఎల్ఏల సమావేశం పాల్గొన్న యేల్మేటీ అమరేందర్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : జూన్15 :- రంగారెడ్డి జిల్లా పరిధిలోని మహేశ్వరం నియోజవర్గంలో తుక్కుగూడ లో గల ఎస్ఎస్ కన్వెన్షనల్ లో జరిగిన బిఎల్ఏ సమావేశం మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలోలి జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు టియుఎఫ్ డిసి చైర్మన్ చల్లా నరసింహ రెడ్డి టీపీసీసీ కార్యదర్శి యేల్మేటీ అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథిగా విచ్చేసిన సమావేశ సమన్వయకర్త బి ఎల్ ఏ ల మాస్టర్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో బూతు స్థాయిలో ఉన్న ఏజెంట్ల నుంచి ఏ విధంగా వివరించాలో పూర్తిగా విశ్లేషణ చేసి ప్రతి ఒక్క కార్యకర్తకు అర్థమయ్యేలా వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ,మాజీ కార్పొరేటర్ గజ్జల రామచంద్ర సీనియర్ నాయకులు వంగేటి మధుసూదన్ రెడ్డి, సొసైటీ మాజీ డైరెక్టర్ రావుల లింగం జల్పెల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అహ్మద్ బామ్ ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మైత్రి ఆనంద్, సీనియర్ నాయకులు గిరి నాయక్, మదారి భాస్కర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలూర్ ట్రాక్టర్ ఓనర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 15జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఆలూరు గ్రామ ట్రాక్టర్ సంఘం నూతన కార్యవర్గము ఏర్పాటు చేశారు. అధ్యక్షులు ఎలిపెద్ది తిరుపతి, కార్యదర్శి ఏనుగు చిన్న అంజిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామం లో రానున్నది కేజీవీల్ సమయం కబడ్డీ రోడ్లు పాడు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అనవసరంగా తిరిగి రోడ్లు పాడుచేయద్దు అని సభ్యులందరికి విజ్ఞప్తి చేశారు. గ్రామంలో తీసుకున్న ప్లాస్టిక్ నివారణకు తమవంతు భాగస్వామ్యంగా గ్రామాణికి సరిపోయే 500 నీళ్ల గ్లాసులు అందజేస్తామని గ్రామ సర్పంచ్ నల్లాల స్వామికి తెలిపారు.

## తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారుడికి ప్రభుత్వ అండ ఎప్పుడు?

### - 70 ఏళ్ల దివ్యాంగుడు మల్లారెడ్డి ఆవేదన



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 15

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో చురుకుగా పాల్గొని యువత, విద్యార్థులు, ప్రజల్లో చైతన్యం కల్పించిన ఉద్యమకారుడు, రెండు సంవత్సరాల క్రితం కాలు కోల్పోయిన దివ్యాంగుడు మల్లారెడ్డి నేడు ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. 70 సంవత్సరాల వయస్సు దాటినా, దివ్యాంగుడిగా జీవనం సాగిస్తున్నప్పటికీ ఆయనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం లేదా పెన్షన్ అందకపోవడం స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ఉద్యమ సమయంలో రాయికల్ ప్రాంతంలో ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో మల్లారెడ్డి కీలక పాత్ర పోషించినట్లు స్థానికులు గుర్తు చేస్తున్నారు. రాష్ట్ర సాధన కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను ఉద్యమం వైపు ఆకర్షించిన ఆయన, ప్రస్తుతం వృద్ధాప్యం, దివ్యాంగత్వంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని, ముఖ్యంగా మల్లారెడ్డికి తక్షణమే దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని కోరుతున్నారు. ఉద్యమ సమయంలో సమాజం కోసం సేవలందించిన వ్యక్తి నేడు సహాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి మల్లారెడ్డి పరిస్థితిని పరిశీలించి తగిన సహాయం అందించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని నిలబెట్టే క్రమంలో ఉద్యమకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## దుబాయ్ లో గుండెపోటుతో వడ్డేలింగాపూర్ వాసి మృతి





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వడ్డేలింగాపూర్ నివాసి అయిన వద్లూరి రాజేందర్ ఉపాధి కోసం దుబాయ్ ఆజాద్ వీస పైన వెళ్లడం జరిగింది. అక్కడ12/06/2026 శని వారం అర్ధరాత్రి 12:30 గంటలకు గుండెపోటు రావడం వారిని దుబాయ్ లోని హాస్పిటల్ కు తీసుకు పోవడం జరిగింది. అదే రోజు రాత్రి చనిపోయినాడు అని వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారికి ఒక కుమారుడు, ఒక కూతురు, భార్య, వృద్ధాప్యంలో తండ్రి ఉన్నారు. వారిది చాలా నిరుపేద కుటుంబం, రెక్కాడితే గాని డొక్కాడని కటిక పేదలు. పేదరికంలో ఉన్నార. కావున ఇలాంటి కుటుంబానికి పెద్ద మనసు చేసుకొని దాతలు ముందుకు వచ్చి మీ మనసుకు నచ్చినంత, మీకు తోచినంత సహాయం అందించగలరని ప్రాధేయపడుతున్నారు. వారి ఫోన్ పే నెంబర్ 8978518058, వద్లూరి లత ( భార్య)

# మెనీ మోర్ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ద డే ..బాస్..!

**- బాస్ కు తన చిత్రమాలికలను అందించిన - భ్రమరాంబిక ప్రాపర్టీస్ ఎండి బండారు మనుదీప్- రియాల్టర్ గంధ్ర నాగేశ్వరరావు**

**- మీ మార్గదర్శకత్వం మా అందరికీ ఎంతో విలువైనది- గుండగాని మధు గౌడ్**

**- మీ నాయకత్వంలో పనిచేయడం మా అదృష్టం- గోల్లూరి గణేష్ సాగర్**





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

ఎల్ బి నగర్ నేచర్ నివాస్ డెవలపర్స్ ప్రధాన కార్యాలయంలో సంస్థ సీ.ఎం డి సికీలమెట్ల శ్రీహరి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భ్రమరాంబిక ప్రాపర్టీస్ సి. ఎండి బండారు మనుదీప్,రియాల్టర్ గంధ్ర నాగేశ్వరరావు బాస్ ని శాలువాతో సత్కరించి తన చిత్రమాలికను అందించారు. మాకు ఎంతో స్ఫూర్తినిచ్చిన శ్రీహరి బాస్ మాత్రమే కాదు మా కోసం ఎల్లప్పుడూ నిలిచే గొప్ప మార్గదర్శిని అన్నారు. గుండగోని మధు గౌడ్ మాట్లాడుతూ మీ మార్గదర్శకత్వం మా అందరికీ ఎంతో విలువైందని, మీ నాయకత్వం మరియు మీ సహకారానికి ధన్యవాదాలు మీకు ఈ ఏడాది మరిన్ని విజయాలు, మంచి ఆరోగ్యం కలగాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. గణేష్ సాగర్, ఏలే భాస్కర్, కల్లెట్ల నర్సింగ్ సాగర్ మాట్లాడుతూ మీ నాయకత్వంలో పనిచేయడం మా అదృష్టంగా భావిస్తూ నీకు పుట్టినరోజు ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు





# వయోవృద్ధుల రక్షణ చట్టం పటిష్టంగా అమలు చేయాలి: ఎమ్మెల్సీ కోదండరాం





సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 15 : వయోవృద్ధుల రక్షణ చట్టం-2007ను తెలంగాణలో సమర్థవంతంగా అమలు చేసేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కోరారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి, ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సూచించారు.ప్రపంచ వయోవృద్ధుల వేదింపుల అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం తార్నాకలోని మర్రి కృష్ణా హాల్‌లో నిర్వహించిన వేదింపుల నివారణ అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆరోగ్య రంగంలో పురోగతి, కుటుంబ నియంత్రణ విధానాల అమలు కారణంగా సమాజంలో సీనియర్ సిటిజెన్ల సంఖ్య పెరుగుతోందని, అయితే వారిపై వివక్ష, వేధింపులు, నిర్లక్ష్య వైఖరి కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వయోవృద్ధుల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా ప్రపంచ వయోవృద్ధుల వేదింపుల అవగాహన దినోత్సవాన్ని ప్రకటించిందని తెలిపారు. వయోవృద్ధులు నిర్లక్ష్యానికి గురైన సందర్భాల్లో ట్రిబ్యునళ్లను ఆశ్రయించి న్యాయం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమాజంలో వయోవృద్ధుల పట్ల గౌరవం, బాధ్యత పెంపొందేలా ప్రభుత్వం అన్ని స్థాయిల్లో చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ మసన చెన్నప్ప, తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చౌదరి, వివిధ జిల్లాలకు చెందిన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ..కరంటోతు శ్రీను నాయక్



వార్త మిర్రర్ :సంస్థాన్ నారాయణపురం ప్రతినిధి జూన్15 :- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మరోమారు ఎన్నికైన కరంటోతు శ్రీను నాయక్ సోమవారం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా కరంటోతు శ్రీను నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మరోసారి అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినందున కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.



## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ లో మార్కండేయ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వేముల సతీష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సంఘ సభ్యుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ దిశగ వారి సభ్యుల వివిధ కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసులు వాడకం నిషేధించడం జరిగింది. ఒకవేళ ఎవరైనా ధిక్కరించి వాడినచో వారికి సంఘం తరఫున 5000/- రూపాయల జరిమానా విధించుటకు సభ్యులంతా కలిసి తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వేముల సతీష్, ఉపాధ్యక్షులు సిరిపురం ఆనంద్, అనుమల్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శి మోర శివ కోశాధికారి డా.నాగభూషణం, ప్రచార కార్యదర్శి మిట్టపల్లి జగన్, ఇతర కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు సలహాదారులు పాల్గొనడం జరిగింది..





## తార్నాక డివిజన్ లో ఘనంగా గండికోట విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూన్ 15 :

తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు తార్నాకలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కాసుల సుదర్శన్ రెడ్డి, అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షుడు కాత విజయ్ కుమార్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్యపోగు రాజశేఖర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శులు బొట్టు సురేష్, సత్యనారాయణ, విక్రమ్ ముదిరాజ్, బీఆర్ఎస్ నాయకులు ఎం.ఎన్. శ్రీనివాస్ రావు, ఆలకుంట హరి, గ్రేటర్ జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, ఎంఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గండికోట ఆనంద్ కుమార్ పాల్గొని విజయ్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కిట్టు, రామారావు, ప్రసాద్ రావు, బాలకృష్ణ, రాజు చౌహాన్, నాగరాజు, రాజు, తరుణ్తో పాటు కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్, వెంకటేష్, గోపి, శివ చెర్రీ, రాంచరణ్, గణేష్, కళ్యాణ్, రమేష్, గిరిబాబు, రవి, కన్నా, రవి కుమార్, రవితేజ, నవీన్, రోహిత్, అశోక్, బన్నీ తదితరులు హాజరై జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు గండికోట విజయ్ కుమార్ ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైటెక్ నీడన 'లోటెక్' బతుకులు!

**అంబులెన్స్‌కూ దారిలేని దుస్థితి**
**హాస్టల్ నిర్వాహకుల ఇష్టారాజ్యం**
**విచ్చలవిడి పార్కింగ్‌తో నరకప్రాయం**
**అధికారుల నిర్లక్ష్యంపై బస్తీవాసుల మండిపాటు**



మాదాపూర్ వార్త మిర్రర్ : పేరుకేమో అంతర్జాతీయ స్థాయి ఐటీ హబ్.. కానీ లోపలికి వెళ్లి చూస్తే కనీసం నడవడానికి కూడా దారిలేని నరకప్రాయమైన దుస్థితి.. ఇది సైబరాబాద్ కమిషనరేట్ మాదాపూర్ పరిధిలోని గుట్టల బేగంపేట్ బస్తీ ప్రజల దైనందిన ఆవేదన. ఇక్కడి హాస్టళ్ల నిర్వాహకులు ఇష్టారాజ్యంగా రోడ్ల ఇరువైపులా విచ్చలవిడిగా వాహనాలు పార్కింగ్ చేస్తుండటంతో, కనీసం ద్విచక్ర వాహనాలు వెళ్లడానికి కూడా వీలు లేకుండా రహదారులు పూర్తిగా స్తంభించిపోయాయి. ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉండి అత్యవసరంగా అంబులెన్స్‌కు ఫోన్ చేసినా, అది బస్తీ లోపలికి రాలేకపోవడంతో రోగులను చేతులపై మోసుకువెళ్లాల్సిన దారుణమైన పరిస్థితులు ఇక్కడ నెలకొన్నాయంటే అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. నెల తిరిగేసరికి హాస్టల్ విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న నిర్వాహకులు, కనీస పార్కింగ్ సదుపాయాలు కల్పించకుండా నడిరోడ్డును తమ సొంత ఆస్తిగా వాడుకుంటుంటే, దీనిపై స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు కళ్ళు తెరిచి, ఈ విచ్చలవిడి పార్కింగ్ ముఠాలపై కఠిన చర్యలు తీసుకుని తమ బస్తీని ఈ ట్రాఫిక్ నరకం నుండి రక్షించాలని గుట్టల బేగంపేట్ స్థానికులు ఆవేదనతో వేడుకుంటున్నారు.









## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి వైకుంఠ ద్వారం నుంచి భువనగిరి కలెక్టరేట్ వరకు బిక్షటన చేస్తూ కందాడి నిరసన

**ప్రతి సంవత్సరం ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ వేయాలి**
**ప్రవేట్ సెక్టార్లో స్థానిక యువతకు 70 శాతం ఉద్యోగాలు కేటాయించాలి**
**పోలీస్ డిపార్ట్మెంట్ లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి**
**నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి**





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి భువనగిరి జిల్లా టిఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆలేరు నియోజకవర్గం ఇన్చార్జిని ఈరోజు ఈ యొక్క తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయం గురించి నా యొక్క పోరాటం వారికి న్యాయం జరిగేదాకా టిఆర్ఎస్ పార్టీ తరఫున నాయక పోరాటం ఆగదు ఈరోజు మన తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు వేస్తా అని మాయ మాటలు చెప్పి అబద్ధపు అబద్ధాలు చెప్పి యువతను నమ్మించి చాలామంది యువత కోచింగ్ సెంటర్లలో లక్షల మంది లక్షల ఖర్చు పెట్టి నిరుద్యోగ యువత ఒక్క పూట అన్నం తిని మరొక పూట పస్తులు ఉండి నీళ్లతో సరిపెట్టుకున్నటువంటి పరిస్థితుల్లో యువత బాధపడుతున్నారు జిల్లా కలెక్టర్ గారికి మా యొక్క విన్నపం తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు దయచేసి న్యాయం చేయండి.

1. యువ వికాసం పథకం అమలు చేయాలి.
2. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలి.
3. పోలీసు డిపార్ట్మెంట్లో 20000 కు పైగా ఖాళీలు ఉన్నందున ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి.
4. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయాలి యువతకు ఉన్న నైపుణ్యాన్ని మరియు టాలెంట్ ని గుర్తించే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.
5. ఉద్యోగానికి అప్లికేషన్ ఫీజు 1000 నుండి 100 రూపాయలకు తగ్గించాలి.
6. జీవో 46 ను రద్దు చేయాలి వయోపరిమితిని పెంచారు.
7. ప్రవేట్ సెక్టార్ లో స్థానిక యువతకు 70% ఉద్యోగాలు కేటాయించాలి.
8. ప్రతి సంవత్సరం ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ వెయ్యాలి.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి యువతకు అవకాశాలు లేకపోవడం వల్ల యువత డ్రగ్స్ కు మరియు మద్యానికి బానిసలుగా మారుతున్నారు కలెక్టర్ గారు దయచేసి టిఆర్ఎస్ పార్టీ నుండి మా యొక్క డిమాండ్లు స్వీకరిస్తారని అది అమలు చేయడానికి నీ వంతు కృషి చేస్తారని కోరుకుంటున్నాను యువత దేనికి బానిసైన ఆ యొక్క బాధ్యత ప్రభుత్వానిదే అని గమనించగలరని మా యొక్క ప్రార్థన.

## రక్తదాత ప్రేరేపిత పురస్కారం అందుకున్న యాదాద్రి భువనగిరి ఏఆర్ అదనపు ఎస్పి వినోద్ కుమార్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాత ప్రేరేపిత పురస్కారం అందుకున్న యాదాద్రి భువనగిరి ఎఆర్ అదనపు ఎస్పీ వినోద్ కుమార్ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 14న స్వచ్ఛంద రక్తదాతలను, రక్తదానాన్ని ప్రోత్సహించిన వ్యక్తులను సత్కరిస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖకు గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల గారి చేతుల మీదుగా రెడ్ క్రాస్ సొసైటీ అందించిన "రక్తదాత ప్రేరేపిత పురస్కారం"ను యాదాద్రి భువనగిరి జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ వినోద్ కుమార్ అందుకున్నారు. జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు 2025 అక్టోబర్ 21న భువనగిరి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన భారీ రక్తదాన శిబిరంలో అత్యధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొని రక్తదానం చేసేలా ప్రోత్సహించినందుకు గాను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది.ప్రపంచ రక్తదాతల దినోత్సవమైన జూన్ 14, 2026 సందర్భంగా రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖ ఈ పురస్కారాన్ని సాధించడం పట్ల జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారు హర్షం వ్యక్తం చేస్తూ అదనపు ఎస్పి వినోద్ కుమార్ గారిని అభినందించారు.అదేవిధంగా, రక్తదాన శిబిరం విజయవంతం కావడానికి విశేషంగా కృషి చేసిన ఆర్ఐ శ్రీనివాస్ నాయుడు, ఆర్ఎస్ఐలు పోలీసు కానిస్టేబుల్ లను,సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవలో భాగంగా మరిన్ని రక్తదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో రక్తదానంపై అవగాహన పెంపొం దించాలని సూచించారు.



## అక్రమ బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వినతి

నాచారం, జూన్ 15, వార్త మిర్రర్ :

నాచారం డివిజన్‌లో విచ్చలవిడిగా కొనసాగుతున్న అక్రమ బెల్ట్ షాపుల కారణంగా యువత మత్తుకు బానిసలవుతూ, సామాజిక సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో భారతీయ జనతా యువ మోర్చా, భారతీయ జనతా పార్టీ నాయకులు నాచారం ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. నాచారం ప్రాంతంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే మూసివేయాలని, యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలని, చట్టవిరుద్ధంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ సమస్యను సానుకూలంగా పరిశీలించి, అక్రమ బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేవైఎం నాయకుడు ఎల్లగొని అభిషేక్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కె. నవీన్, రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, ఆర్.కె. నాయుడు, పదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, గంగిచెట్టి నవీన్ గౌడ్, అర్కాల సాయి



గౌడ్, ఒరుగంటి వెంకటేష్, కిషోర్, నడిగోటు బాలకృష్ణ, ఆర్. నవీన్ కుమార్, కందారి భాస్కర్, పిట్లం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## కల్వకుర్తి పట్టణాభివృద్ధి పై ప్రత్యేక దృష్టి

కల్వకుర్తి, జూన్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:–

కల్వకుర్తి పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కసిరెడ్డి నారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పట్టణ పరిధిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, రహదారులు, డ్రైనేజీల అభివృద్ధి వంటి అంశాల పై విస్తృతంగా చర్చించారు. అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వర్షపు నీటి నిల్వలు, డ్రైనేజీల శుభ్రత, ప్రజలకు కలిగే ఇబ్బందులను నివారించే చర్యల పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో వైస్ ఛైర్‌పర్సన్, కమిషనర్, కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మోదీ పాలనకు 12 ఏళ్లు

### - స్వచ్ఛ భారత్‌తో సేవా కార్యక్రమాల్లో బీజేపీ శ్రేణులు

కల్వకుర్తి ఊర్కొండ జూన్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:–

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్రంలో తన పదవి కాలాన్ని 12 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా, బీజేపీ మండల అధ్యక్షుడు కె. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఊర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామం, ఊర్కొండ మండల కేంద్రంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముచ్చర్లపల్లి మరియు ఊర్కొండ ప్రభుత్వ పాఠశాలల ఆవరణలను శుభ్రపరచడంతో పాటు మొక్కలకు పాదులు చేయడం, ముళ్ల చెట్లను తొలగించడం వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన స్వచ్ఛ భారత్ ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పరుశరామ్, బ్రహ్మచారి, శ్రీను రేపని వెంకటరెడ్డి, శ్రీను, రవి, సురేష్, రాంరెడ్డి, నిరంజన్, మల్లేష్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసుల ఉక్కుపాదం

### - ఎస్సై కురుమూర్తి



కల్వకుర్తి జూన్ 15 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామం రామగిరి వద్ద నిన్న రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లను పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టిప్పర్ డ్రైవర్లు మరియు యజమానుల పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కురుమూర్తి తెలిపారు.అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ చేపట్టారు. అక్రమ ఇసుక రవాణా పై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలా పాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఇజ్జత్‌నగర్ కాలనీ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న నిర్లక్ష్య కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

### టి. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు...



మాదాపూర్ వార్త మిర్రర్ : ఇజ్జత్‌నగర్ కాలనీలో రోడ్డు నిర్మాణం పేరుతో ఉన్న రహదారిని పూర్తిగా పగలగొట్టి 20 రోజులు గడిచినా ఇప్పటి వరకు కొత్త రోడ్డు వేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ మండిపడ్డారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు, కాంట్రాక్టర్లు ప్రజల ఇబ్బందులను పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు. రోడ్డు పగలగొట్టిన తర్వాత పనులను మధ్యలోనే వదిలేయడంతో కాలనీవాసులు నిత్యం దుమ్ము, ధూళి, గుంతలు, డ్రైనేజీ మెన్ వాల్స్ పగిలిపోవడంతో డ్రైనేజీ రోడ్డుపై పారుతుంది భరించలేని దుర్వాసనతో దోమలు ఈగలు బురదతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు బయటకు రావాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఇంటి లోపలికి వెళ్లే పరిస్థితి లేక కనీసం 50 కుటుంబాలు రోడ్డు పాల్ అయ్యే పరిస్థితి ఏర్పడ్డది. అసలుకు అధికారులు ఉన్నారా మున్సిపల్ అధికారులు ఉన్నారా లేదా పాలకులు ఉన్నారా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారువర్షాలు పడితే పరిస్థితి మరింత దారుణంగా మారి ప్రమాదాలకు కారణమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల పన్నుల డబ్బుతో చేపట్టే పనుల్లో ఇలాంటి నిర్లక్ష్యం సహించరానిదని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో కాలనీ ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అధికారుల కార్యాలయాల ముట్టడి వరకు ఉద్యమాన్ని విస్తరిస్తామని టి. రామకృష్ణ హెచ్చరించారు.

# కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు





కూకట్పల్లి జూన్ 15 వార్త మిర్రర్:- కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజామనిషి, సామాజిక సేవకులు మందలపు సాయిబాబు చౌదరి 51వ జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు, అనుచరులు, మిత్రులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కేక్ కట్ చేసి, పుష్పగుచ్ఛాలు, గజమాలలతో సన్మానించారు. బాణాసంచా కాల్చి, నినాదాలతో జన్మదిన వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ మందలపు సాయిబాబు చౌదరి గత 25 సంవత్సరాలుగా ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. కరోనా కాలంలో నిత్యావసర సరుకుల పంపిణీ, వరదలు మరియు ఇతర ప్రకృతి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు వైద్య సహాయం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ స్వయంగా బొకే అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, చౌదరి ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న నాయకుడు. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, ఇంకా ఎక్కువ సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు మరింత చేరువ కావాలని కోరుకుంటున్నాను. సమాజానికి ఆయన చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమైనవి అని పేర్కొన్నారు. అలాగే ఆయనకు ఆశీర్వాదాలు అందజేస్తూ, ఆయురారోగ్యాలతో నిండి ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు, మిత్రులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ సంఘాల నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు. వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిశాయి.

# ప్రజావాణిలో 97 ఫిర్యాదులు స్వీకరణ.....

## సత్వర పరిష్కారానికి కమిషనర్ ఆదేశాలు...





సైబరాబాద్ వార్త మిర్రర్ :

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో సైబరాబాద్ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులు మరియు సూచనలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎంసీ కమిషనర్ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించి ప్రాధాన్యత ఆధారంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత మరియు జవాబుదారీతనం ఉండాలని కమిషనర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 97 ఫిర్యాదులు మరియు వినతులు..... స్వీకరించబడగా, వాటిని తదుపరి పరిశీలన మరియు పరిష్కార చర్యల కోసం సంబంధిత శాఖలకు పంపించారు. శాఖల వారీగా అందిన ఫిర్యాదులు.....టౌన్ ప్లానింగ్ విభాగం లో 77 ఫిర్యాదులు నమోదుగాక ,ఇంజినీరింగ్ విభాగంలో 8, ఫైనాన్స్ ఽ అకౌంట్స్ విభాగంలో -- 1, మరియు చెరువులు (లేక్స్) -- 2రెవెన్యూ -- 2శానిటేషన్ -- 3,ట్రాన్స్‌పోర్ట్-- 1,అర్బన్ బయోడైవర్సిటీ --విభాగంలో 2,అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ విభాగంలో -- 1 ఫిర్యాదులు అందాయని తెలిపారు. ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత బృందాలతో సమన్వయం చేసుకుని, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ, సకాలంలో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలు తమ సమస్యలను నేరుగా పరిపాలన దృష్టికి తీసుకువచ్చే ముఖ్యమైన వేదికగా కొనసాగుతోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, సమస్యలను వేగంగా పరిష్కరించడం మరియు ప్రజా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం కోసం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని కమిషనర్ తెలిపారు.

# జై శ్రీకృష్ణ --- మానవ సేవే మాధవ సేవ

## కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ





వార్త మిర్రర్ తెలంగాణ స్టేట్ బ్యూరో

కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. ఈ పవిత్ర కార్యక్రమంలో సుమారు 600 నుండి 700 మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించి భరపేట భోజనం చేసి ఆనందాన్ని పొందారు. ఈ సేవా కార్యక్రమం విజయవంతం కావడానికి సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్ సహా సమితి యొక్క అన్ని పదాధికారులు, సభ్యులు అందించిన సహకారం అమూల్యం. అందరి సమిష్టి కృషితో ఈ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది. "మానవ సేవే మాధవ సేవ" అనే సందేశంతో కృష్ణ గోపాల్ సేవా సమితి భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని అన్నారు







## ప్రభుత్వ కాలేజ్, జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించిన -సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, -అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులుసుంకు బాలచంద్ర స్వామీ

వార్త మిర్రర్ :సంస్థాన్ నారాయణపురం ప్రతినిధి జూన్15 :- యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, పాలకవర్గం, డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర తో కలిసి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి జూనియర్ కాలేజ్, జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక వసతులు, వివిధ సమస్యలను అడిగి తెలుసుకోని అది త్వరలో అన్ని సమస్యలను పరిష్కరిస్తారని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుంకు బాలచంద్ర హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచులు దేశిడి నరేందర్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, వార్డు సభ్యులు మందుగుల బాలకృష్ణ, సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, ఆలీమా యూసుఫ్, బల్గూరి శివ, పట్నం బాలకృష్ణ, సభావత్ రఘు నాయక్, సింగం బిక్షపతి, చిలువేరు రమాదేవి శంకర్, నీళ్ల అనిత శంకర్, గ్రామ ప్రజలు రాచకొండ రమేష్ బాబు, గునీగంటి రాజు గౌడ్, ఉప్పల వెంకటేష్,బద్దుల పెద్ద మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, సింగం కృష్ణ,ఉప్పల నాగరాజు, పల్లె ఆనంద్ గౌడ్,ఎండి హర్షద్, కొండ నవీన్ గౌడ్, వినుకొండ అజయ్ తదితరులు పాల్గొన్నారు





## నోట్ బుక్స్ టెక్ట్స్ బుక్స్ ల పంపిణీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జూన్ 15

జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 2026-2027 విద్యా సంవత్సరంనకు విద్యార్థులకు నోటు బుక్స్, టెక్ట్స్ బుక్స్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కౌన్సిలర్ పురె శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థితికి ఎదగాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు పొన్నం రమేష్, మల్లేశం, సత్యనారాయణ, అలీ, రాజా గంగ జమున, గంగాధర్, నాగరాజు, వనిత, తిరుమల గంగాధర్, పద్మజ, యాస్మిన్ ఫాతిమా, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### మైతాపూర్ లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ


రాయికల్ మండలం మైతాపూర్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తలారి నాగ మణి, ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డి, అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు శ్యామల, నాయకుడు తలారి రాజేష్, ఉపాధ్యాయులు మధు, కార్తీక్, గిరిధర్, గంగారాజం, నర్సయ్య, గంగారాజంలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క ఓటు పరిరక్షణే లక్ష్యం

## -- కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలి:కేఎల్ఆర్‌లి

## --తుక్కుగూడలో కాంగ్రెస్ బీఎల్‌ఏలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి : జూన్15 :-

మహేశ్వరం నియోజకవర్గంలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్క ఓటు పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పనిచేయాలని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ ) ఆదేశాల మేరకు తుక్కుగూడలోని ఎస్ఎస్ఆర్ గార్డెన్స్‌లో నియోజకవర్గానికి చెందిన బూత్ లెవెల్ ఏజెంట్స్ కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్, విజయ డైరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి సీనియర్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరిగిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓటర్ల పేర్లు పెద్దఎత్తున తొలగించబడిన ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహిస్తే పార్టీకి, ప్రజాస్వామ్యానికి నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఎదురయ్యే అంశాలను ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వివరంగా వివరిస్తూ, బీఎల్ఓలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్న ఆయన, అర్హులైన ఒక్క ఓటు కూడా జాబితా నుంచి తొలగించబడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. ఇంటింటి సర్వే సమయంలో ప్రజలతో మమేకమై వారి వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు జరిగేలా చూడాలని సూచించారు. అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీపై జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, సమర్థత సాధించడంలో బీఎల్‌ఏల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించడం, కొత్త ఓటర్లను నమోదు చేయించడం, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించబడకుండా చూడడం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లు, లోపాలు లేదా అభ్యంతరకర అంశాలు గమనించినా వెంటనే గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు. అవసరమైతే అప్పీల్ ప్రక్రియ ద్వారా న్యాయం సాధించే అవకాశాలు ఉన్నందున ప్రతి అంశాన్ని బాధ్యతగా పర్యవేక్షించాలని సూచించారు. శిక్షణా కార్యక్రమంలో ఓటర్ల జాబితా పరిశీలన, సవరణల విధానం, ఇంటింటి సందర్శన కార్యక్రమాలు, ప్రజలతో సమన్వయం, ఎన్నికల సంఘం నిబంధనలు, అభ్యంతరాల పరిష్కార విధానం తదితర అంశాలపై గుత్తా అమిత్ రెడ్డి బీఎల్‌ఏలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి తుక్కుగూడ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించాలి

నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన ఎలాంటి సమస్యలు, సందేహాలు లేదా అభ్యంతరాలు ఉన్నా వెంటనే తుక్కుగూడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని కేఎల్ఆర్ సూచించారు. పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉన్న సభ్యులు, బాధ్యులు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తారని తెలిపారు.